# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 75 శనివారం 13-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజన..

# మారనున్న హద్దులు



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేసిన డివిజన్ల పునర్విభజనపై భారీ అభ్యంతరాలు వెల్లువెత్తాయి. రెండు రోజుల్లోనే 320 ఫిర్యాదులు వచ్చాయి. కొత్త హద్దులు, పేర్లు, జనాభా అసమానతలపై ప్రజలు, అన్ని పార్టీల నేతలు తీవ్రంగా ఎదురు చేస్తున్నారు. స్పష్టమైన పటాలు ఇవ్వకుండానే అభ్యంతరాలు స్వీకరించడంపై విమర్శలు పెరిగాయి. కొన్ని ప్రాంతాలను దూరంలోని డివిజన్లలో చేర్చడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కొన్ని హద్దులు, పేర్లు మార్చే ఆలోచనలో ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ తీవ్ర అభ్యంతరాలకు దారితీసింది. కేవలం రెండు రోజుల్లోనే 320 వరకు ఫిర్యాదులు జీహెచ్ఎంసీకి అందాయి. కొత్తగా నిర్ణయించిన సరిహద్దులు, డివిజన్ల పేర్లు , జనాభా అసమానతలపై రాజకీయ పార్టీల నేతలతో పాటు, స్థానిక ప్రజల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పునర్విభజన ప్రక్రియపై అధికార పార్టీ కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, ఎంఐఎం నేతలు గగ్గోలు పెడుతున్నారు. వారి ప్రధాన అభ్యంతరం.. కొత్త హద్దులతో కూడిన పటాలను ప్రజలకు, నేతలకు అందుబాటులో ఉంచకుండానే.. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఆహ్వానించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.దీనివల్ల ఏ ప్రాంతం ఏ డివిజన్‌లో కలిసింది అనే స్పష్టత లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో.. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న బల్దియా ఉన్నతాధికారులు, ఆన్‌లైన్‌లో డివిజన్ల హద్దులతో పాటు మరికొంత సమాచారాన్ని అందుబాటులోకి ఉంచాలని నిర్ణయించారు. పునర్విభజనలో అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను పూర్తిగా విస్మరించారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని గ్రామాలు డివిజన్ పక్కనే ఉన్న 5 కి.మీల దూరంలో ఉన్న మరో డివిజన్లో కలపడంపైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ.. కమిషనర్ ఆర్వీ. కర్ణన్‌కు ఫిర్యాదు చేస్త్నారు. పునర్విభజన సరిగా జరగలేదని విమర్శలు వస్తున్నాయి. అందిన ఫిర్యాదుల్లో ఎక్కువ శాతం డివిజన్ల పేర్లు, జనాభా అసమానతలపై ఉన్నాయి. చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర, చార్మినార్ నియోజకవర్గాలకు సంబంధించి లలితాబాగ్, హరిబౌలి వంటి డివిజన్ల హద్దులు, పేర్లు మార్చాలంటూ ఎంఐఎం నేతల నుంచి 18 ఫిర్యాదులు అందాయి. దాదాపు 20 డివిజన్లకు 60 వేల నుంచి 80 వేల జనాభాను నిర్ణయించగా.. కొన్ని డివిజన్లకు కనిష్ఠంగా 20 వేలు, మరికొన్నింటికి గరిష్ఠంగా 80 వేల జనాభాతో సరిహద్దులు నిర్ణయించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. శివరాంపల్లి ప్రాంతాన్ని సులేమాన్‌నగర్ డివిజన్‌లో కలపడంపై కూడా స్థానికులు అసంతృప్తి వ్యక్తంచేశారు. సమస్యల తీవ్రతను గుర్తించిన అధికారులు, కొన్ని డివిజన్ల పేర్లు, హద్దులను మార్చాలని ఏకాభిప్రాయానికొచ్చారు. డివిజన్ల పునర్విభజనపై కార్పొరేటర్ల అభిప్రాయాలను తెలుసుకునేందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఈ నెల 16న పాలకమండలి సమావేశం నిర్వహించనున్నారు. అభ్యంతరాల స్వీకరణకు డిసెంబరు 17 తో గడువు ముగుస్తుంది. డిసెంబరు 18న డివిజన్ల పునర్విభజనకు తుది ఆమోదం తెలపాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.

## గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.



మీ సహోదరుడిగా ఆశీర్వదించండి, గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.
వేమూరి సురేష్. మహాకూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, కట్టుకొమ్ము గూడెం, ( రామాపురం.) డిసెంబర్ 12 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం కట్ట కొమ్ముగూడెం (రామాపురం) కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సిపిఐ, పార్టీలు కలిసి మహాకూటమిగా శుక్రవారం భారీ ర్యాలీతో ప్రతి గడప గడప కు ప్రచారం చేస్తూ కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేమూరి సురేష్ ని గెలిపించాలని నినాదాలతో భారీ ర్యాలీని నిర్వహించినారు. ఈ సందర్భంగా మహాకూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్ మాట్లాడుతూ, ఈ గ్రామంలో వివిధ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీమణులు, నన్ను ఆశీర్వదించి, గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆమోదించినందుకు ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారి ద్వారా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నేను మీ ముందుకు ప్రచార నిమిత్తం వస్తున్నాను. నా ఎన్నికల గుర్తు "కత్తెర గుర్తు" పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను గ్రామపంచాయతీకి పంపించగలరని, మరియు మన గ్రామాభివృద్ధికి మీ అందరి సలహా సూచనలతో గ్రామానికి, గ్రామ ప్రజలకు కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చి , సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీలు, ప్రజలకు కావలసిన, వృద్ధాప్య పింఛన్లు, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ, ఒంటరి మహిళలు పింఛన్లు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారి సాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు ప్రయత్నం, వికలాంగుల పింఛన్లు, తాగునీటి సమస్య, గ్రామంలో పారిశుద్ధ్యం, రైతులకు రైతు భరోసా, రైతు బీమా, బోనస్ ఇంకా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికి చేరుటకు, గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు అర్హులైన ఇండ్లు లేని నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తానని, తప్పకుండా వారికి ఇప్పిస్తానని, మరియు విజయవాడ- హైదరాబాద్ రహదారి నుండి మన గ్రామానికి వచ్చే రహదారి విస్తరణ గూర్చి ప్రయత్నం, ఇంకా గ్రామానికి గ్రామ ప్రజలకు కావాల్సిన సహాయ సహకారాలు నా వంతు కర్తవ్యం గా అందించి వారి రుణం తీర్చుకుంటానని, మీరు తప్పకుండా నా ఎన్నికల గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని మరోసారి మీకు నా హృదయపూర్వకంగా రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాని, వారు అన్నారు.

## మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.

గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.
పులి వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. డిసెంబర్ 12 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో శుక్రవారం భారీ ర్యాలీతో ప్రతి గడప గడప కు ప్రచారం చేస్తూ " లేడీస్ పర్స్ గుర్తు" పై మీ అమూల్యమైన ఓటు వేసి పులి వెంకటేశ్వర్లు ని గెలిపించాలని నినాదాలతో భారీ ర్యాలీని నిర్వహించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీమణులు, నన్ను ఆశీర్వదించి, గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆమోదించినందుకు ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారి ద్వారా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నేను మీ ముందుకు ప్రచార నిమిత్తం వస్తున్నాను. నా ఎన్నికల గుర్తు " లేడీస్ పర్స్ గుర్తు" పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను గ్రామపంచాయతీకి పంపించగలరని, మరియు మన గ్రామాభివృద్ధికి మీ అందరి సలహా సూచనలతో గ్రామానికి, గ్రామ ప్రజలకు కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చి , సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీలు, ప్రజలకు కావలసిన, వృద్ధాప్య పింఛన్లు, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ, ఒంటరి మహిళలు పింఛన్లు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారి సాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు ప్రయత్నం, వికలాంగుల పింఛన్లు, తాగునీటి సమస్య, గ్రామంలో పారిశుద్ధ్యం, రైతులకు రైతు భరోసా, రైతు బీమా, బోనస్ ఇంకా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికి చేరుటకు, గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు అర్హులైన ఇండ్లు లేని నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తానని, తప్పకుండా వారికి ఇప్పిస్తానని, మరియు గ్రామానికి గ్రామ ప్రజలకు కావాల్సిన సహాయ సహకారాలు నా వంతు కర్తవ్యం గా అందించి వారి రుణం తీర్చుకుంటానని, మీరు తప్పకుండా నా ఎన్నికల గుర్తు " లేడీస్ పర్స్ గుర్తు" పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని మరోసారి మీకు నా హృదయపూర్వకంగా రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాని, వారు అన్నారు.



## మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.





గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.
మందులు నాగయ్య. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. డిసెంబర్ 12 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో శుక్రవారం భారీ ర్యాలీతో ప్రతి గడప గడప కు ప్రచారం చేస్తూ "రేంచి గుర్తు" పై మీ అమూల్యమైన ఓటు వేసి మందుల నాగయ్య ని గెలిపించాలని నినాదాలతో భారీ ర్యాలీని నిర్వహించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మందుల నాగయ్య మాట్లాడుతూ, ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీమణులు, నన్ను ఆశీర్వదించి, గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆమోదించినందుకు ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారి ద్వారా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నేను మీ ముందుకు ప్రచార నిమిత్తం వస్తున్నాను. నా ఎన్నికల గుర్తు "రేంచి గుర్తు" పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను గ్రామపంచాయతీకి పంపించగలరని, మరియు మన గ్రామాభివృద్ధికి మీ అందరి సలహా సూచనలతో గ్రామానికి, గ్రామ ప్రజలకు కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చి , సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీలు, ప్రజలకు కావలసిన, వృద్ధాప్య పింఛన్లు, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ, ఒంటరి మహిళలు పింఛన్లు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారి సాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు ప్రయత్నం, వికలాంగుల పింఛన్లు, తాగునీటి సమస్య, గ్రామంలో పారిశుద్ధ్యం, రైతులకు రైతు భరోసా, రైతు బీమా, బోనస్ ఇంకా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికి చేరుటకు, గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు అర్హులైన ఇండ్లు లేని నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తానని, తప్పకుండా వారికి ఇప్పిస్తానని, మరియు గ్రామానికి గ్రామ ప్రజలకు కావాల్సిన సహాయ సహకారాలు నా వంతు కర్తవ్యం గా అందించి వారి రుణం తీర్చుకుంటానని, మీరు తప్పకుండా నా ఎన్నికల గుర్తు "రేంచి గుర్తు" పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని మరోసారి మీకు నా హృదయపూర్వకంగా రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాని,వారు అన్నారు.

## 6 లైన్లుగా నిర్మాణం..

హైదరాబాద్‌ను 'భారత్ ఫ్యూచర్ సిటీ' కి అనుసంధానం చేసే కీలకమైన 'రతన్‌టాటా రోడ్డు' నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 300 అడుగుల (100 మీటర్లు) వెడల్పు గల ఈ గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ఔటర్ రింగ్ రోడ్డులోని రావిర్యాల నుంచి అమన్‌గల్ వద్ద రీజినల్ రింగ్ రోడ్డు వరకు 41.50 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. ఈ రహదారిని 6 లేన్ల ప్రధాన రోడ్డు మార్గంగా నిర్మించి.. భవిష్యత్‌లో 8 లైన్లుగా విస్తరించనున్నారు. అయితే.. రైతులు అంగీకరించకపోవడంతో ప్రస్తుతం ప్రభుత్వ భూముల్లోనే పనులు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మహానగరానికి ధీటుగా.. నాలుగో ముఖ్య నగరంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'కు అనుసంధానం చేసే కీలకమైన మౌలిక సదుపాయాల పనులు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ల సరసన నిలిచే ఈ నూతన నగరానికి వెళ్లే ప్రధాన రహదారిని 'రతన్‌టాటా రోడ్డు'గా ఇప్పటికే నామకరణం చేశారు. ఈ 300 అడుగుల (100 మీటర్లు) వెడల్పు గల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు తాజాగా మొదలయ్యాయి. రతన్‌టాటా రోడ్డు ప్రాజెక్టు మొత్తం 41.50 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. ఇది వ్యూహాత్మకంగా నగరంలోని ముఖ్య ప్రాంతాలను అనుసంధానిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్డు లోని రావిర్యాల (ఔటర్ ఎగ్జిట్-13) నుంచి ఈ రోడ్డు మొదలవుతుంది. ఈ రోడ్డు కొంగరఖుర్ద్, ఫిరోజ్‌గూడ, లేమూర్, పంజగూడ మీదుగా మీర్‌ఖాన్‌పేట (ఫ్యూచర్ సిటీ) వరకు 18 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మీర్‌ఖాన్‌పేట నుంచి ముచ్చెర్ల, కడ్తాల్ మీదుగా అమన్‌గల్ వద్ద రాబోయే రీజినల్ రింగ్ రోడ్డు ను లింక్ చేస్తుంది. ఈ రోడ్డు రంగారెడ్డి జిల్లాలోని 6 మండలాలు (మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, అమన్‌గల్) పరిధిలోని 14 గ్రామాలకు అనుసంధానం కానుంది. 41.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి మొత్తం 916 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఇందులో 568 ఎకరాల వరకు పట్టా భూములు ఉన్నాయి. భూసేకరణ చేయాల్సి ఉన్న వివిధ గ్రామాల రైతులు కొంతమేర అంగీకారం తెలపకపోవడంతో.. అధికారులు ప్రస్తుతానికి ప్రభుత్వ భూముల్లో మాత్రమే గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులను చేపట్టారు. రైతులు అంగీకారం తెలిపిన తర్వాతే మిగిలిన భూమిని సేకరించి నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఫారెస్టు, టీజీఐఐసీ, ప్రభుత్వ భూములతో కలిపి 348 ఎకరాల వరకు సేకరించారు. ఈ రతన్‌టాటా రోడ్డును కేవలం సాధారణ రహదారిగా కాకుండా.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత ఆధునిక ప్రమాణాలతో నిర్మిస్తున్నారు.

# డబ్బులు కాదూ దీవెనలే ముఖ్యం' అనే హృదయాలు

కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్స్ శుభకార్యాల్లో డబ్బులు కాదూ దీవెనలే ముఖ్యం' అనే హృదయాలు

సమాజానికి మార్గం చూపుతున్న మంచి మనస్తత్వం

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్12

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ లోని ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ప్రత్యేకమైన కారణంతో ఇప్పుడు ప్రజల్లో ప్రశంసలు అందుకుంటోంది. సాధారణంగా చాలా ప్రాంతాల్లో శుభకార్యాలు, , పుట్టినరోజు వేడుకలు వివాహ వేడుకలు,, గృహప్రవేశాలు వంటి సందర్భాలలో ట్రాన్స్‌జెండర్‌లు డబ్బులు డిమాండ్ చేస్తారన్న భావన ఉంది. కానీ కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్లు మాత్రం మా ఆశీర్వాదం చాలూ డబ్బులు తీసుకోం" అనే మానవతా విలువలను ముందుకు తీసుకెళ్తూ సమాజానికి మంచి సందేశం ఇస్తున్నారు.

మనసు కరిగించే వారి మృదుస్వభావం

కాగజ్‌నగర్‌లో ఏ ఇంట్లో శుభకార్యం జరిగినా అక్కడికి వెళ్లే ట్రాన్స్‌జెండర్లు "సంతోషం పంచుకోవడానికి వచ్చాం గానీ డబ్బుల కోసం కాదు" అని స్పష్టంగా అంటారు.వారి ఈ మాటలు విన్న ప్రతీ కుటుంబం ఆశ్చర్యపోతూ, వారిని ప్రేమతో ఆహ్వానిస్తుంది.వివాహం నామకరణం, ఇంటి వేడుక ఏ సందర్భమైనా దీవెనలే ముఖ్యమని, మనిషి మనసు మంచిగా ఉండాలనే వారు కోరుకుంటారు. ఎవరో ఇవ్వాలనుకుంటే మాత్రమే తీసుకుంటారు.అదికూడా ఇచ్చే ప్రేమ గుర్తుగా అని వినయంగా స్వీకరిస్తారు.

సమాజానికి నిలువెత్తు సందేశం

ఎక్కడ చూసినా అవగాహన లోపాలు, అపోహలు, వివక్షలు పెరుగుతున్న ఈ కాలంలో కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్లు తమ ప్రవర్తనతో సమాజానికి గొప్ప సందేశం ఇస్తున్నారు.మన బతుకులో గౌరవం ముఖ్యరౌడబ్బులు కాదు అనే వారి సూటి మాటలు, నిజాయితీ ప్రవర్తన ఇప్పుడు ప్రతి ఇంట్లో చర్చగా మారింది. తమను అర్థం చేసుకుంటౌ వారు మనుషులు కాదు, మనసులు ఎక్కువ మంది తమను అర్థం చేసుకోలేదనే బాధ ఉన్నప్పటికీ వారు మాత్రం ద్వేషానికి ప్రేమతోనే స్పందిస్తున్నారు.తమ జీవనోపాధికి కష్టపడతారు కానీ ఎవరికీ భారం కాకూడదనే ఆలోచనతో జీవిస్తున్నారు. కాగజ్‌నగర్‌లోని అనేక కుటుంబాలు చెబుతున్నాయి ఇంత మంచితనం ఉన్న ట్రాన్స్‌జెండర్లు మా దగ్గర ఉన్నందుకు గర్వంగా ఉంది ప్రభుత్వం, సమాజం చేయాల్సినది వారి మనస్తత్వం గొప్పది.కానీ జీవితంలో ఎదుర్కొనే సవాళ్లు మాత్రం పెద్దవి.ఉపాధి అవకాశాలు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు స్వయం ఉపాధి కోసం పథకాలు ప్రత్యేకంగా సాంఘిక రక్షణ చర్యలు వీటిలో ప్రభుత్వం మరింత ముందుకు రావాలి. సమాజం కూడా వారిని ఒప్పుకోని సంస్కృతి నుండి 'మనవాళ్లే' అనుకునే దిశగా మారాలి.

కాగజ్‌నగర్‌కు గర్వకారణం

డబ్బులు డిమాండ్ చేస్తారు అన్న అపోహలను చెరిపేస్తూ స్వచ్ఛమైన మనసుతో శుభకార్యాలకు దీవెనలు అందిస్తున్న కాగజ్‌నగర్ ట్రాన్స్‌జెండర్లు మనసు మంచిగా ఉన్నవారే నిజమైన మనుషులు అనే గొప్ప సందేశాన్ని అందిస్తున్నారు.వారి మంచితనం వారి మానవతౌ సమాజాన్ని మార్చే శక్తి కలిగి ఉంది. కాగజ్‌నగర్ ప్రజలు కూడా వారిని ప్రేమగా అంగీకరిస్తూ ఆదరణ అందిస్తున్నారు.

# మహిళలకు శుభవార్త..

రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టీసీ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. 2026 సంవత్సరం ప్రారంభం నుంచే ఈ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం లేకుండా, లబ్ధిదారుల ఫోటో, పేరు, చిరునామాతో కూడిన ఈ కార్డులు ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి. విద్యార్థుల బస్ పాస్‌లను కూడా వీటిలోకి మార్చనున్నారు. వారికి వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని అందిస్తారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకోబోతుంది. స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. 2026 ఏడాది ప్రారంభం నుంచే ఈ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకోవడానికి గాను ప్రయాణ సమయంలో ఆధార్ కార్డు చూపించాల్సి వస్తోంది. అయితే త్వరలోనే వీటి స్థానంలో స్మార్ట్ కార్డు తీసుకు రావాలని నిర్ణయించుకుంది. ఈ కొత్త స్మార్ట్ కార్డుల్లో లబ్ధిదారుల ఫోటో, పేరు, చిరునామా ఉంటాయి. ఢిల్లీలో వినియోగంలో ఉన్న 'సహేలీ' తరహాలో రాష్ట్రంలో స్మార్ట్ కార్డులను తీసుకురావాలని ఆర్టీసీ యోచిస్తోంది. విద్యార్థుల బస్ పాస్‌లను కూడా ఈ స్మార్ట్ కార్డుల్లోకి మార్చాలని భావిస్తున్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలు రెండేళ్లలో 251 కోట్ల ప్రయాణాలు చేశారు. వీటి విలువ దాదాపు రూ.8,500 కోట్లు అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం, తెలంగాణలో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి తమ వెంట ఆధార్ కార్డును తీసుకెళ్లాలి. ఒకవేళ కార్డు లేకపోతే, టికెట్ కొనుక్కోవాల్సి వస్తుంది. అయితే, ఈ ఇబ్బందులను తొలగించడానికి ఆర్టీసీ యాజమాన్యం స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ స్మార్ట్ కార్డులను 2026 సంవత్సరం మొదట్లోనే అందుబాటులోకి తీసుకురావాలని ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వాస్తవంగా 2025 ఏడాదిలోనే వీటిని ప్రవేశపెట్టాలని అనుకున్నప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం అయింది. ఇప్పుడు కొత్త ఏడాది ప్రారంభంలోనే ఈ విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ స్మార్ట్ కార్డుపై లబ్ధిదారుల ఫోటో, పేరు, చిరునామా వంటి వివరాలు ముద్రించి ఉంటాయి. ఈ కార్డులు కేవలం మహిళలకు మాత్రమే పరిమితం కాదు. విద్యార్థుల బస్ పాస్‌లను కూడా స్మార్ట్ కార్డుల్లోకి మార్చేందుకు ఆర్టీసీ ప్రయత్నిస్తోంది. కొత్త విద్యా సంవత్సరం నుంచే హైదరాబాద్‌లో ఈ కార్డులను ప్రయోగాత్మకంగా ప్రారంభించి, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా విస్తరించాలని యోచిస్తున్నారు. రాయితీలతో ప్రయాణం చేసే వారికి కూడా ఈ స్మార్ట్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. ఈ స్మార్ట్ కార్డుల వల్ల ప్రయాణం మరింత సులభతరం అవుతుందని ఆర్టీసీ భావిస్తోంది.




# బల్గూరి స్నేహ దుర్గయ్య గెలిపుకై గ్రామములో భారీ ర్యాలీ



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విరమించుకొని సంపూర్ణ మద్దతు.
బిఆర్ఎస్ మద్దతుతో ఫుట్బాల్ కు పెరిగిన బలం.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గణపవరం. డిసెంబర్ 12 ( గురునాథం జిల్లా బ్యూరో) మండల పరిధిలోని గణపవరం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి బల్గూరి స్నేహ దుర్గయ్య గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించేందుకు శుక్రవారం గ్రామములో టిఆర్ఎస్ పార్టీతో కలిసి పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పలు వార్డులలో వార్డు మెంబర్లుతో కలసి ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న అభ్యర్థి శుక్రవారం ఎన్నికల బరిలో నుంచి విరమించుకొని తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆమె తెలిపారు. ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని అన్నారు. గ్రామంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి నా వెంట నడుస్తున్నందుకు మీ అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో యువత, గ్రామ పెద్దలు, ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. నన్ను గెలిపిస్తే గణపవరం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని తెలిపారు ప్రతి ఇంటిలో అక్షరం ఆరోగ్యం ఆర్థిక అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు గ్రామములో నూటికి నూరు శాతం అక్షరాస్యతకు సాధించడమే నా మొదటి ప్రాధాన్యత అన్నారు. ముఖ్యంగా గ్రామములో ప్రధాన సమస్యలు ముస్లిం బజార్ నుంచి చెరువు కట్ట వైపు డబల్ లైన్ బ్రిడ్జి నాయుళ్ల బజార్ నుంచి చెరువు కట్ట పై కొత్త బ్రిడ్జి మన చెరువును మినీ ట్యాంక్ బండి గా అభివృద్ధి చేస్తానని సొసైటీ ఆఫీస్ నుంచి చాకలి బజారు మీదుగా కూచిపూడి వరకు రోడ్డు కాల్వకట్టల పునర్ధరణ నీటిపారుదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల శ్రీనివాసరెడ్డి, బండి చిన్న కోటయ్య, అమరబోయిన లక్ష్మయ్య యాదవ్, చామకూరి గురువయ్య, సానికొమ్ము తరుణ్ రెడ్డి, కొండా ధనమూర్తి, గడ్డం రామిరెడ్డి, కాసాని శ్రీను, ఏ లక్ష్మయ్య, గాయం రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు లులు మాల్ తరహాలో..

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి 'లేక్‌షోర్ మాల్' ప్రారంభం రోజున ఉచిత ఆఫర్ల కోసం భారీ రద్దీ నెలకొంది. మొదటి 1000 మందికి ఉచిత కూపన్లు లేదా వోచర్‌లు ఇస్తామని ప్రకటించడంతో.. వందల మంది లోపలికి వెళ్లడానికి ఒక్కసారిగా పరుగులు తీశారు. ఇది దాదాపు తొక్కిసలాట లాంటి పరిస్థితికి దారితీసింది. గతంలో లూలూ మాల్ ప్రారంభంలోనూ ఇలాంటి రద్దీనే ఏర్పడింది. మాల్ ఎక్కడికీ పోదని.. ఉచితాల కోసం పబ్లిక్ సేఫ్టీని విస్మరించవద్దని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో కొత్తగా ప్రారంభమైన 'లేక్‌షోర్ మాల్' ఓపెనింగ్ రోజున ఊహించని జన సంద్రాన్ని చూసింది. ముఖ్యంగా కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద చాలా రోజులుగా ఈ మాల్ ప్రారంభం కోసం నగరవాసులు ఎదురుచూస్తున్నారు. అందుకే.. మాల్ తలుపులు తెరుచుకోగానే, వందల మంది ప్రజలు లోపలికి వెళ్లేందుకు ఒక్కసారిగా పరుగులు తీయడం.. దాదాపు తొక్కిసలాట లాంటి పరిస్థితి ఏర్పడటం అందరినీ ఆందోళనకు గురిచేసింది. ఈ భారీ జనసమూహానికి ప్రధాన కారణం మాల్ యాజమాన్యం ప్రకటించిన ప్రత్యేక ఆఫర్ అని తెలుస్తోంది. మాల్ ప్రారంభమైన రోజున లోపలికి వచ్చే మొదటి 1000 మందికి ఉచిత కూపన్లు లేదా డిస్కౌంట్ వోచర్‌లు ఇస్తామని ప్రకటించారు. ఈ ఉచిత బహుమతులను దక్కించుకోవాలనే ఆతృత తోనే, వేలాది మంది ప్రజలు ఉదయం నుంచే మాల్ గేట్ల వద్ద గుమిగూడి, తలుపులు తెరవగానే ఒక్కసారిగా లోపలికి పరుగెత్తారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. హైదరాబాద్‌లో ఇలాంటి అసాధారణ రద్దీ ఏర్పడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో లూలూ మాల్ ప్రారంభం అయినప్పుడు కూడా ఇంచుమించు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. కూకట్‌పల్లిలోనే లూలూ మాల్ ప్రారంభమైనప్పుడు.. భారీ సంఖ్యలో ప్రజలు రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అంతేకాకుండా.. మాల్ లోపల కూడా గందరగోళం నెలకొంది. కొంతమంది నియంత్రణ కోల్పోయి.. సూపర్‌మార్కెట్ లోని ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటెమ్‌లను పగలగొట్టడం.. తిని పడేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఇప్పుడు లేక్‌షోర్ మాల్ ప్రారంభంలో కూడా అలాంటి పరిస్థితే ఏర్పడింది. ఈ ఘటనపై నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందించారు. 'మాల్ ఎక్కడికీ పోదు, కొన్ని రోజులు ఆగి వెళ్లవచ్చు. ఆ జనాల్లో జాగ్రత్త' అని కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. కొంతమంది నెటిజన్లు ఉచిత ఆఫర్ల కోసం జనాలు చూపే ఆతృతపై విమర్శలు చేశారు. ఈ రకమైన రద్దీని ఊహించి.. మాల్ యాజమాన్యం భద్రతా ఏర్పాట్లు సరిగా చేయలేదని, ప్రమాదాలుజరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. కూకట్‌పల్లి వై జంక్షన్ వంటి రద్దీ ప్రాంతంలో ఇలాంటి భారీ మాల్స్ ఓపెన్ అయినప్పుడు ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. మొత్తం మీద.. కొత్తగా వచ్చిన మాల్ హైదరాబాద్ షాపింగ్ మ్యాప్‌లో మరో ఆకర్షణగా నిలిచింది. లేక్‌షోర్ మాల్ లో.. షాపింగ్, గేమింగ్, మూవీస్, ఫుడ్ కోర్ట్ ఇలా సకల సౌకర్యాలతో భారీ విస్తీర్ణంలో ప్రారభం అయింది.

# 'బుక్‌మైషో'పై హైకోర్టు సీరియస్..




బాలకృష్ణ 'అఖండ 2' టికెట్ ధరల పెంపు విషయంలో బుక్‌మైషోపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. టికెట్ ధరల పెంపు విషయంపై కోర్టులో పిటిషన్ దాఖలైంది. బుక్‌మైషో పెంచిన ధరలకే టికెట్లు విక్రయించిందని అందులో పేర్కొన్నారు. దీన్ని విచారించిన కోర్టు.. బుక్‌మైషోను ప్రశ్నించింది. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో చెప్పాలంది. మరోవైపు, భవిష్యత్తులో ఏ సినిమాకు టికెట్ ధరలు పెంచేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అఖండ్ 2 విషయంలో పొరపాటు జరిగిందన్నారు. ప్రముఖ నటుడు బాలకృష్ణ నటించిన 'అఖండ్ 2' శుక్రవారం (డిసెంబర్ 12) విడుదలైంది. అఖండ 2 సినిమా టికెట్ల ధర పెంపుపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసింది. అయితే కోర్టు తీర్పును పట్టించుకోకుండా ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో పెంచిన ధరకే టికెట్లు విక్రయించారని పిటిషనర్ ఆరోపించారు. బుక్‌మైషో తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలంటే లెక్క లేదా అంటూ ఘాటుగా స్పందించింది. కోర్టు ఆదేశాలు ఇచ్చినా.. ఎందకు పెంచిన ధరలకు అఖండ 2 టికెట్లు అమ్మారని ప్రశ్నించింది. హైకోర్టు ప్రశ్నలపై బుక్‌మైషో స్పందించింది. కోర్టు ఉత్తర్వులు తమకు అందేలోపే.. ప్రేక్షకులు సినిమా టికెట్లను కొనుగోలు చేశారని చెప్పింది. అయితే ఇప్పుడు మీ వెబ్‌సైట్‌లో పెంచిన ధరకు టికెట్లు అమ్ముతున్నారా? లేదా? అని హైకోర్టు ప్రశ్నించింది. అంతేకాకుండా ఎందుకు బుక్‌మైషోపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోకూడదో చెప్పాలంది. కాగా, జీవోను సింగిల్ బెంచ్ రద్దు చేయగా.. డివిజన్ బెంచ్ స్టే విధించింది. ఈ నెల 14 వరకు స్టే కొనసాగుతుందని చెప్పింది. తదుపరి విచారణ డిసెంబర్ 15కి వాయిదా వేసింది. అయితే ఇటీవల కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వం టికెట్ల రేట్లు పెంచుకోవడానికి ప్రత్యేక జీవోలు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్‌రోడ్స్‌లో ఉన్న సంధ్య థియేటర్ వద్ద గతంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో టికెట్ రేట్లు పెంచేది లేదని చెప్పిన ప్రభుత్వం అఖండ 2 మాత్రం అనుమతి ఇచ్చింది. దీనిపై స్పందించిన సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఇకపై రాష్ట్రంలో ఎలాంటి సినిమాలకూ టికెట్ల ధరలు పెంచే ప్రసక్తే లేదని తెలిపారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తామన్నారు. 'అఖండ 2' విషయంలో పొరపాటు జరిగిందన్నారు. భవిష్యత్‌లో సినిమా టికెట్ రేట్లు పెంచేది లేదని.. దీని కోసం నిర్మాతలు, దర్శకులెవరూ తమ దగ్గరకు రావొద్దని తేల్చిచెప్పారు. అఖండ-2 సినిమాకు సంబంధించి.. చిత్రం విడుదలైన డిసెంబర్ 12 నుంచి డిసెంబర్ 14 వరకు టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై రూ. 50.. మల్టీప్లెక్స్‌ల్లో అయితే రూ. 100 పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. కాగా, డిసెంబర్ 11వ తేదీ ప్రీమియర్ షో టికెట్ ధరను రూ. 600 నిర్ణయించిన ప్రభుత్వం.. సినిమా టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చే లాభాల్లో 20 శాతం సినీ కార్మికుల సంక్షేమానికి కేటాయించాలని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# జేఎన్టీయూలో ప్రొఫెసర్ అరాచకాలు..



విద్యార్థులకు మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక ప్రొఫెసర్, హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో దారుణానికి ఒడిగట్టాడు. అదే యూనివర్సిటీలో పనిచేసే ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళను ఉద్యోగం నుంచి తీసేస్తానని బెదిరించి.. పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మోసం చేసిన ఆ కీచక ప్రొఫెసర్, బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది. ప్రొఫెసర్ అంటే ఉద్యోగం కాదు.. అది ఒక పవిత్రమైన బాధ్యత. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే యువతకు పాఠాలు చెప్పి.. మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక వ్యక్తి.. ఇంతటి నీచమైన పనులకు పాల్పడటం క్షమించరాని నేరం. విద్యాబుద్ధులు నేర్పే ఆలయం లాంటి విశ్వవిద్యాలయంలో ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవడం.. యావత్ మానవత్వానికే సిగ్గుచేటు. హైదరాబాద్‌లోని ప్రముఖ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ యూనివర్సిటీ లో జరిగిన ఒక ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది. జేఎన్‌టీయూలో పనిచేసే ఒక ప్రొఫెసర్, అదే యూనివర్సిటీలో ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళపై దారుణానికి ఒడిగట్టాడు. వీరిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారమని నమ్మించి.. మొదట బాధితురాలిని తన బుట్టలో వేసుకున్నాడు. ఆ తర్వాత అసలు రంగు బయటపెట్టాడు. ఆ ప్రొఫెసర్.. నిన్ను ఉద్యోగం నుంచి తీసేస్తాను అంటూ నిత్యం బెదిరింపులకు పాల్పడుతూ.. ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. భయంతో ఆమె ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేకపోయింది. పని ఉందనే సాకుతో బాధితురాలిని అర్ధరాత్రి వరకు తన ఛాంబర్‌లో ఉంచుకోవడం.. దీనివల్ల ఆమె భార్యాభర్తల మధ్య విభేదాలు రావడం.. చివరకు ఆ ప్రొఫెసర్ ఆమె కాపురాన్ని కూడా కూల్చేయడం జరిగింది.ఒంటరిగా ఉంటున్న బాధితురాలి నిస్సహాయతను అవకాశంగా మలుచుకున్న ఆ కీచక ప్రొఫెసర్, శారీరకంగా.. మానసికంగా మరింతగా వేధించాడు. రోజురోజుకూ ప్రొఫెసర్ వేధింపులు పెరిగిపోవడంతో.. వాటిని తట్టుకోలేకపోయిన బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఆఖరికి ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించగా.. కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.జీఎన్టీయూ లాంటి విద్యా సంస్థలో ఇలాంటి ఘటన జరగడంతో.. అక్కడ చదువుతున్న విద్యార్థులు.. పనిచేస్తున్న ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు.




# విరాట్ కోహ్లీ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్..




భారత సీనియర్ బ్యాటర్, రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ.. తిరిగి దేశవాళీ క్రికెట్‌లోకి ఆడుగు పెడుతున్నారు. అతడు త్వరలోనే జరగబోయే విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్నారు. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. దీంతో ఢిల్లీ ప్రాబబుల్స్‌లో అతడికి చోటు దక్కింది. కోహ్లీ చివరిసారిగా 2010లో అంటే 15 ఏళ్ల క్రితం ఈ టోర్నీలో ఆడాడు. తాజాగా మరోసారి కోహ్లీ ఈ టోర్నీకి రీఎంట్రీ ఇవ్వనుటీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ .. దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనేందుకు అంగీకరించాడు. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో వరుస సెంచరీలతో సత్తాచాటిన కోహ్లీ.. ప్రతిష్ఠాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలోనూ బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ పేరు ఉంది. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ధ్రువీకరించింది. కోహ్లీ ఈ టోర్నీలో పాల్గొంటానని సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది."విజయ్ హజారే ట్రోఫీలో తాను ఆడతానని విరాట్ కోహ్లీ ధృవీకరించాడు. అయితే అతడు ఎన్ని మ్యాచ్‌లలో ఆడతాడో ఇంకా స్పష్టంగా తెలియదు. విరాట్ కోహ్లీ జట్టులో ఉండటం అనేది డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండే ఆటగాళ్లలో ఎంతో ఉత్సాహం నింపుతుంది" అని అని డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ తెలిపారు.ఢిల్లీ జట్టు విజయ్ హజారే ట్రోఫీ లో డిసెంబర్ 24న ఆంధ్రప్రదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. కర్ణాటకలోని ఆలూరులో ఈ మ్యాచ్ జరగనుంది. కాగా విరాట్ కోహ్లీ.. చివరిసారిగా 2010లో విజయ్ హజారే ట్రోఫీలో ఆడాడు. ఢిల్లీ, సర్వీసెస్ మధ్య జరిగిన మ్యాచులో అతడు బరిలోకి దిగాడు. ఒకవేళ ఇప్పుడు అతడు తుది జట్టులోకి వస్తే.. సుమారు 15 ఏళ్ల తర్వాత ఈ ట్రోఫీలో రీఎంట్రీ ఇచ్చినట్లు అవుతుంది. విజయ్ హజారే ట్రోఫీ కోసం ఎంపిక చేసిన ప్రాబబుల్స్‌లో విరాట్ కోహ్లీతో పాటు.. రిషభ్ పంత్ కూడా ఉన్నాడు.విరాట్ కోహ్లీ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల సౌతాఫ్రికాతో సిరీస్‌లో 2 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సహా 302 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. అయితే వన్డే ప్రపంచకప్ 2027లో ఆడాలంటే.. దేశవాళీ క్రికెట్‌లో ఆడుతూ ఫిట్‌నెస్ కాపాడుకోవాలని బీసీసీఐ ఇటీవల సూచించింది. దీంతో 37 ఏళ్ల కోహ్లీ.. విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు సిద్ధమయ్యాడు. రోహిత్ శర్మ కూడా ముంబై తరఫున బరిలోకి దిగనున్నాడు.న్నాడు.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్..

వచ్చే ఏడాది టీ-20 ప్రపంచ కప్‌కు భారత్- శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లకు సంబంధించి.. టికెట్ సేల్స్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ గురువారమే ప్రారంభించింది. ఈ క్రమంలోనే క్రికెట్ అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది ఐసీసీ. కనీసం రూ. 100 నుంచే టికెట్ ధరల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మ్యాచ్‌ల ప్రాముఖ్యతను బట్టి టికెట్ ధరల్ని ఐసీసీ నిర్ణయించింది. బుక్ మై షో ద్వారా టికెట్లను కొనుగోలు చేయొచ్చు. భారత్‌లో క్రికెట్‌ను విపరీతంగా ఆరాధిస్తారు. అభిమానిస్తారు. ఇదొక ఆట మాత్రమే కాదు.. ఒక భావోద్వేగం. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా.. విపరీతమైన ఆదరణ లభిస్తుంది. ఎక్కడ క్రికెట్ మ్యాచ్ జరిగినా.. జనం విపరీతంగా వస్తుంటారు. అయితే.. టికెట్ ధరలు కాస్త ఎక్కువగా ఉంటాయన్న కారణంతో.. వేలకు వేలు ఖర్చు చేయలేక.. స్టేడియంలో ప్రత్యక్షంగా చూడాలని ఉన్నప్పటికీ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు కాస్త వెనుకడుగు వేస్తుంటారు. కానీ ఇప్పుడు ఇలాంటి వారి కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి అదిరిపోయే శుభవార్త అందించింది. వచ్చే ఏడాది జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కోసం టికెట్ అమ్మకాలు ప్రారంభించిన ఐసీసీ.. చాలా తక్కువ ధరలకే వీటిని అందుబాటులోకి తెచ్చింది. వరల్డ్ కప్ మ్యాచ్‌ల టికెట్ ధరల్ని.. చారిత్రక కనిష్ఠ స్థాయిలకు చేర్చింది. కనీసం రూ. 100 నుంచే ఈ మ్యాచ్‌ల్ని చూసే వీలు కల్పిస్తోంది. డిసెంబర్ 11 (గురువారం) సాయంత్రం 6.45 గంటల నుంచి టికెట్ సేల్స్ ప్రారంభమైనట్లు ఐసీసీ వెల్లడించింది. భారత్- శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చే ఈ వరల్డ్ కప్ 2026, ఫిబ్రవరి 7న ప్రారంభం కానుంది. ఈ క్రమంలో.. ఫేజ్-1 టికెట్ విక్రయాల్ని ప్రారంభించింది.టికెట్లను బుక్ చేసుకోవాలనుకునే వారి..వెబ్‌సైట్‌కు వెళ్లి.. అక్కడ మీరు 20 జట్లలో ఒక టీమ్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అది బుక్ మై షోకు రీడైరెక్ట్ అవుతుంది. అక్కడ మీరు మ్యాచ్‌ల వివరాలు.. టికెట్ ధరలు తెలుసుకోవచ్చు. వేదికను సెలక్ట్ చేసుకొని కూడా ఇక్కడ వివరాలు చూడొచ్చు. అయితే అన్ని మ్యాచ్‌లకు.. అన్ని వేదికల్లో టికెట్లు ఒకేలా ఉండవు. లీగ్ దశలోనే కనీసం రూ. 100 ధరలు ఉన్నాయి. సూపర్-8 స్టేజ్‌కు ధరలు కాస్త పెరుగుతాయి. భారత్ ఆడే మ్యాచ్‌లకు లీగ్ దశలోనూ కాస్త ధరలు ఎక్కువతోనే ప్రారంభం అవుతున్నాయి. ఇవి కనీసం రూ. 300, రూ. 500, రూ. 750 ఇలా ప్రారంభమవుతున్నాయి.ఇందులో భాగంగా 20 లక్షల టికెట్లను అందుబాటులో ఉంచినట్లు ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా వెల్లడించారు. ప్రతి క్రికెట్ అభిమాని.. తమ ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రపంచ స్థాయి క్రికెట్ మ్యాచ్‌ల్ని స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించాలన్నదే తమ లక్ష్యం అని గుప్తా చెప్పారు. భారత్‌లో కనీసం రూ. 100 నుంచి అందుబాటులో ఉండగా.. శ్రీలంక కరెన్సీలో 1000 నుంచి ప్రారంభమవుతున్నాయి. ఇది భారత కరెన్సీలో కనీసం రూ. 292 గా చెప్పొచ్చు.ఈసారి టీ-20 వరల్డ్ కప్‌లో 20 జట్లు పాల్గొంటున్నాయి. మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. కొలంబోలో పాకిస్థాన్- నెదర్లాండ్స్ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. తొలి రోజే వెస్టిండీస్- బంగ్లాదేశ్ కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో తలపడనుండగా.. ముంబై వాంఖడే స్టేడియంలో యూఎస్ఏ.. టీమిండియా తన పోరును ప్రారంభించనుంది. మార్చి 8న ఫైనల్ జరగనుంది. టోర్నీ కోసం మొత్తం 8 వేదికల్ని ఎంపిక చేశారు. వీటిల్లో భారత్‌లో 5 (ముంబై- వాంఖడే స్టేడియం, అహ్మదాబాద్- నరేంద్ర మోడీ స్టేడియం, చెన్నై- ఎంఏ చిదంబరం స్టేడియం, న్యూఢిల్లీ- అరుణ్ జైట్లీ స్టేడియం, కోల్‌కతా- ఈడెన్ గార్డెన్స్), శ్రీలంకలో 3 (కొలంబోలో 2- ప్రేమదాస స్టేడియం, సింఘాలీస్ స్పోర్ట్స్ క్లబ్ క్రికెట్ గ్రౌండ్, క్యాండీ- పల్లెకెలే ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం) ఉన్నాయి.

# ఇలా ఆడితే కష్టమే బ్రో..!



సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. తాను ఎదుర్కొన్న తొలి బంతికే లుంగీ ఎంగిడ బౌలింగ్‌లో పెవిలియన్ చేరిపోయాడు. దీంతో అతడిపై సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ వస్తున్నాయి. తుది జట్టులో అతడిని ఎందుకు తీసుకోవడం అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. సంజూ శాంసన్, యశస్వి జైశ్వాల్ లాంటి ఆటగాళ్లను ఆడించాలని సూచిస్తున్నారు. టీమిండియా టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ .. టీ20 క్రికెట్‌లో వైఫల్యం కొనసాగుతోంది. ఆసియాకప్ 2025 ద్వారా టీ20 జట్టులోకి వైస్ కెప్టెన్‌గా రీఎంట్రీ ఇచ్చిన అతడు.. అప్పటి నుంచి ఆశించిన మేర రాణించలేకపోతున్నాడు. పదే పదే విఫలం అవుతూ.. జట్టుగా భారంగా మారాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టీ20లో గోల్డెన్ డక్ అయ్యాడు. భారత్ తరఫున గత 18 టీ20 మ్యాచ్‌లలో అతడు ఒక్క ఫిఫ్టీ కూడా చేయకపోవడం గమనార్హం. ముఖ్యంగా సౌతాఫ్రికాతో గత నాలుగు మ్యాల్‌లలో అతడు సింగిల్ డిజిట్‌కే ఔట్ అయ్యాడు. వరుసగా 0, 8, 4, 0 నమోదు చేశాడు. ఈ ప్రదర్శనతో శుభ్‌మన్ గిల్‌పై నెట్టింట ట్రోల్స్ వస్తున్నాయి. వరుసగా విఫలం అవుతున్నా.. అతడికి ఛాన్స్‌లు ఇవ్వడం ఏంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. యశస్వి జైశ్వాల్, సంజూ శాంసన్ లాంటి ప్లేయర్లు ఎదురుచూస్తున్నా.. పదే పదే విఫలం అవుతున్న గిల్‌కు ఎందుకు అవకాశం ఇస్తున్నారని కామెంట్లు చేస్తున్నారు. అంతర్జాతీయ టీ20లలో మూడు సెంచరీలు చేసిన సంజూ శాంసన్‌పై.. గంభీర్ అండ్ కో కావాలనే వేటు వేస్తున్నారని వ్యాఖ్యానించాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ సరిగ్గా చేయలేని వాడిని తుది జట్టులో ఎందుకు ఆడిస్తున్నారని పేర్కొంటున్నారు.

# ఇది కోల్‌కతా నైట్ రైడర్స్ కాదు..

టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి గౌతమ్ గంభీర్ ప్రయోగాలకు పెద్ద పీట వేస్తున్నాడు. అందులో భాగంగా బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు చేస్తున్నాడు. కానీ ఈ అతి ప్రయోగాలు టీమిండియా కొంప ముంచుతున్నాయి. తాజాగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో టీ20లోనూ మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను బరిలోకి దింపడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. లెఫ్ట్ హ్యాండర్ అభిషేక్ క్రీజ్‌లో ఉన్నప్పుడు మరో లెఫ్టీ అయిన అక్షర్‌ను ఫించ్ హిట్టర్‌గా పంపించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. న్యూ చండీగఢ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో భారత్ ఓటమిపాలైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ పవర్ ప్లే ముగియక ముందే ఓటమిని ఖాయం చేసుకుంది. కానీ తిలక్ వర్మ పోరాటం కారణంగా 162 పరుగులైనా చేయగలిగింది. భారీ లక్ష్య ఛేధనలో టీమిండియా ఓడిపోయిన తర్వాత క్రికెట్ అభిమానులు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు.214 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు తొలి ఓవర్లోనే గిల్ వికెట్ కోల్పోయింది. పేలవ ఫామ్‌లో ఉన్న గిల్.. ఎదుర్కొన్న తొలి బంతికే వికెట్ సమర్పించుకున్నాడు. మరుసటి ఓవర్ చివరి బంతికి అభిషేక్ శర్మ ఔట్ కాగా.. కాసేపటికే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పెవిలియన్ చేరాడు. దీంతో టీమిండియా 3.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయింది.శుభ్‌మన్ గిల్ వరుసగా విఫలం అవుతున్నప్పటికీ.. ఈ మ్యాచ్‌లోనూ సంజూ శాంసన్‌ను ఆడించకుండా.. గిల్‌నే బరిలోకి దింపడం విమర్శలకు తావు ఇచ్చింది. అంతే కాదు ఫస్ట్ ఓవర్లోనే గిల్ ఔటైతే.. వన్ డౌన్‌లో తిలక్ వర్మను పంపించకుండా.. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను పంపించడం పట్ల క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బ్యాటింగ్ ఆల్‌రౌండర్, మంచి హిట్టర్ అయిన శివమ్ దూబే 8వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. అప్పటికే మ్యాచ్ పూర్తిగా చేజారింది. 18వ ఓవర్ చివరి బంతికి బ్యాటింగ్‌కు దిగిన దూబే.. తాను ఎదుర్కొన్న రెండో బంతికే బౌల్డ్ అయ్యాడు. దీంతో మ్యాచ్‌లో భారత్ ఓటమి పూర్తిగా ఖాయమైంది.ప్రత్యర్థి భారీ లక్ష్యాన్ని ముందు ఉంచినప్పుడు..ఇంతకు ముందెన్నడూ 210కిపైగా టార్గెట్‌ను ఛేజ్ చేసిన చరిత్ర లేనప్పుడు.. మూడో స్థానంలో తిలక్ వర్మను కాదని అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్‌కు దింపడం, దూబేను సరిగా ఉపయోగించుకోకపోవడం ఏంటనే ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది. గౌతమ్ గంభీర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో చేస్తున్న మార్పులు, అనవసర ప్రయోగాలు టీమిండియా కొంప ముంచుతున్నాయని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంభీర్ ప్రయోగాల వల్లే.. మంచి ఫినిషర్ అయిన రింకూ సింగ్ కూడా జట్టులో చోటు కోల్పోయాడని కొందరు అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. సంజూ శాంసన్, యశస్వి జైశ్వాల్, రుతురాజ్ గైక్వాడ్ లాంటి ఆటగాళ్లు అవకాశాల కోసం ఎదురు చూస్తున్నప్పుడు.. వరుసగా విఫలం అవుతున్న గిల్‌కు పదే పదే అవకాశాలు ఇవ్వడం ఏంటనే ప్రశ్న వినిపిస్తోంది. "భారీ లక్ష్యాన్ని ఛేధించేటప్పుడు నీ బెస్ట్ బ్యాటర్లు ముందుగా బ్యాటింగ్‌కు దిగాలి. పించ్ హిట్టర్‌ను బరిలోకి దింపితే అతడు హిట్టింగ్ చేయాలి. కానీ రెండో టీ20లో అక్షర్ పటేల్‌ను పించ్ హిట్టర్‌గా పంపించారు, అతడు 21 బంతుల్లో 21 పరుగులు చేశాడు. అతడు దూకుడుగా ఆడాల్సింది, కానీ అలా ప్రయత్నించే క్రమంలో ఔటయ్యాడు. అక్షర్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్ పంపించే ప్లాన్‌ను నేను సమర్థించను. తొలి ఓవర్లోనే ఓపెనర్ ఔటైతే.. క్రీజ్‌లో నిలదొక్కుకోవడం అవసరం. కానీ అది జరగడం లేదు. ఇది అలవాటుగా మారక ముందే, దీన్ని ఇండియా సరి చేయాల్సిన అవసరం ఉంది" అని టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికా దిగ్గజ బౌలర్ డేల్ స్టెయిన్ మాట్లాడుతూ.. గంభీర్ బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు చేయడం ప్రధాన తప్పిదం అని అభిప్రాయపడ్డాడు. "మూడో స్థానంలో బరిలోకి దిగేది మీ అత్యుత్తమ బ్యాటర్ అయ్యుండాలి. అది ప్రయోగాలు చేసే సందర్భం కాదు. అక్షర్ బ్యాటింగ్ చేయగలడు. కానీ ఒత్తిడి పరిస్థితుల్లో మూడో స్థానంలో బ్యాటింగ్ పంపించడం అనేది అతణ్ని తోడేళ్లకు బలి చేయడం లాంటిదే. ఒకవేళ అభిషేక్ శర్మ ముంద ఔటై ఉంటే.. లెఫ్ట్, రైట్ కాంబినేషన్ కోసం అక్షర్‌ను పంపించారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ కుడి చేతి వాటం బ్యాటర్ ఔటయ్యాడు. లెఫ్ట్ హ్యాండర్ క్రీజ్‌లో ఉన్నాడు. అలాంటప్పుడు మరో ఎడమ చేతి వాటం బ్యాటర్‌ను బ్యాటింగ్‌కు పంపించడం దేనికి?" అని స్టెయిన్ ప్రశ్నించాడు.బ్యాటింగ్ ఆర్డర్లో ఓపెనర్ల స్థానాలతోపాటు మూడో స్థానాన్ని కూడా ఫిక్స్ చేయాలని.. మిగతా స్థానాల్లో ఆటగాళ్లను సందర్భానికి తగ్గట్టుగా మార్చుకోవచ్చని గంభీర్‌కు ఉతప్ప సూచించాడు. "ముందుగా బ్యాటింగ్ చేసినా, లక్ష్యాన్ని ఛేధించేటప్పుడైనా.. టాప్-3ని కచ్చితంగా ఫిక్స్ చేయాలి. అవి స్పెషలిస్ట్ రూల్స్. ఫ్లెక్సిబిలిటీ అనేది మంచి పునాది పడిన తర్వాత.. పవర్ ప్లే ముగిసిన తర్వాతే ఉండాలి. పదే పదే ప్రయోగాలు చేయడం అనేద ప్రధాన టోర్నీల్లో కీలకమైన దశలో భారత్‌ను దెబ్బతీస్తుందని భయపడుతున్నా. వరల్డ్ కప్లో ఇలాంటివి చేయొద్దు" అని ఉతప్ప అభిప్రాయపడ్డాడు.చివర్లో ఒక మాట.. గౌతమ్ గంభీర్ కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా ఉన్న సమయంలో కరేబియన్ స్పిన్నర్ సునీల్ నరైన్‌ను ఓపెనర్‌గా బ్యాటింగ్‌కు పంపించి సక్సెస్ అయ్యాడు. కొడితే సిక్స్‌లు లేదంటే ఔట్ అన్నట్టుగా నరైన్ ఆడేవాడు. గౌతీ కోల్‌కతా హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా నరైన్‌ను ఇలాగే ఓపెనర్‌గా ఆడించాడు. ఇప్పుడు కూడా బహుశా అదే ఆలోచన ధోరణితో ఉన్నాడు కాబోలు.. బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన అక్షర్ పటేల్‌ను ఫస్ట్ ఓవర్లోనే క్రీజ్‌లోకి పంపించాడు. అయితే గంభీర్ గుర్తించాల్సింది ఏంటంటే.. ఇది ఐపీఎల్ కాదు, అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్.








## 'అఖండ 2' తాండవం...



రోషన్ కనకాల హీరోగా నటించిన 'మోగ్లీ 2025' సినిమా డిసెంబర్ 13న విడుదల కానుంది. ఇవాళ రాత్రి ప్రీమియర్లు పడబోతున్నాయి. అంతకంటే ముందుగా సెలబ్రిటీల కోసం ప్రీమియర్ షోలు వేశారు. నాని, శ్రీ విష్ణు, చందు మొండేటి, అనుదీప్ కేవీ, సాయి రాజేష్ వంటి టాలీవుడ్ ప్రముఖులు మూవీ చూసి తెగ పొగిడేశారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో కొత్త లవ్ స్టోరీ, నటీనటుల నటన, కాల భైరవ బీజీఎం అద్భుతంగా ఉన్నాయని అందరూ ప్రశంసించారు. అల్లు అర్జున్ కూడా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. రోషన్ కనకాల హీరోగా నటించిన రెండవ చిత్రం ' మోగ్లీ 2025 '. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సాక్షి మడోల్కర్ హీరోయిన్ గా నటించింది. బండి సరోజ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా.. డిసెంబర్ 13న రిలీజ్ కానుంది. ఈరోజు (డిసెంబర్ 12) రాత్రి పెయిడ్ ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి. అంతకంటే ముందుగా సెలబ్రిటీల కోసం స్పెషల్ ప్రీమియర్ షో వేశారు.'మోగ్లీ' మూవీ స్పెషల్ ప్రీమియర్ షోకి పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు హాజరయ్యారు. సినిమా చూసి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. హీరోలు నాని, శ్రీ విష్ణు మూవీ చూసి సోషల్ మీడియాలో రివ్యూ ఇచ్చారు. "మోగ్లీ టీమ్ అద్భుతమైన విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. ఆల్రెడీ నేను సినిమా చూశాను. చాలా బాగుంది. నటీనటులు అందరూ చాలా బాగా నటించారు. రేపు సినిమా విడుదల కానున్న నేపథ్యంలో డైరెక్టర్ సందీప్ రాజ్, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి శుభాకాంక్షలు" అని నాని ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. మోగ్లీ సినిమా చాలా బాగుందని, ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో కొత్త లవ్ స్టోరీ చూపించారని, యాక్టర్స్ చాలా బాగా నటించారని శ్రీవిష్ణు చెప్పారు. "మోగ్లీ ఒక బ్యూటిఫుల్ న్యూ ఏజ్ లవ్ స్టోరీ. యంగ్ టీం నిజంగా ఒక గొప్ప సినిమా తీశారు. రోషన్ కనకాల చాలా మెచ్యూర్ గా నటించాడు. అతను చాలా దూరం వెళ్తాడు. బండి సరోజ్ కుమార్, సాక్షి మడోల్కర్, హర్ష చెముడు.. అందరూ తమ పాత్రల్లో అద్భుతంగా నటించారు. సందీప్ రాజ్ కథనాన్ని చాలా నీట్ గా ప్రజెంట్ చేశాడు. కాలభైరవ తన బీజీఎంతో దానిని పరిపూర్ణం చేశాడు. నిర్మాత విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా టీమ్ మొత్తానికి అభినందనలు" అని ట్వీట్ చేశారు. దర్శకులు చందు మొండేటి, అనుదీప్ కేవీ, సాయి రాజేష్, నిర్మాతలు రాఖచీ, ధీరజ్ మొగిలినేని 'మోగ్లీ' సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారు. "చాలా రోజుల తర్వాత ఒక మంచి లవ్ స్టోరీ చూశామనే ఫీలింగ్ వచ్చింది. లవ్ సీన్స్, యాక్షన్ సన్నివేశాల్లో రోషన్ అద్భుతంగా నటించాడు. ఫారెస్ట్ లో సీన్స్ సందీప్ రాజ్ చాలా బాగా తీసాడు. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను" అని అనుదీప్ అన్నారు. నటీనటులు చాలా బాగా నటించారని, క్లయిమాక్స్ పోర్షన్ చాలా ఎమోషనల్ గా ఉందని చందు మొండేటి అభిప్రాయపడ్డారు. 'మోగ్లీ' సినిమా అదిరిపోయిందని, క్లయిమాక్స్ పీక్స్ అని ధీరజ్ మొగిలినేని అన్నారు. కాల భైరవ రీరికార్డింగ్ ఇరగదీశాడని, సినిమాని నిలబెట్టాడని చెప్పారు. హీరో రోషన్, బండి సరోజ్ పర్ఫార్మన్స్ ఇంకా మైండ్ లోనే తిరుగుతోందని, బొమ్మ బ్లాక్ బస్టర్ అని పేర్కొన్నారు.

## తండ్రైన టాలీవుడ్ హీరో

టాలీవుడ్ నటుడు తిరువీర్ తండ్రిగా ప్రమోషన్ పొందారు. తాజాగా ఆయన భార్య కల్పనారావు పండంటి మగబిడ్డకు జన్మనివ్వగా, ఈ శుభవార్తను తిరువీర్ స్వయంగా సోషల్ మీడియాలో పంచుకున్నారు. తమ బిడ్డ చేతిని పట్టుకొని ఉన్న ఫోటోతో పాటు "నాయినొచ్చిండు" అని రాసిన ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయ్యింది. సెలబ్రిటీలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో విజయంతో మంచి జోష్‌లో ఉన్న తిరువీర్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులకు కమిట్ అవుతున్నారు. టాలీవుడ్‌లో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించిన యువ హీరో తిరువీర్ . చిన్న పాత్రలతో మొదలై హీరోగా ఎదిగిన ఆయన ప్రయాణం నేటితరం నటులకు ఎంతో ప్రేరణాత్మకం. 2016లో 'బొమ్మలరామారం' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేసిన ఆయన, తర్వాత టక్ జగదీష్, పరేశాన్, మసూద వంటి వివిధ కంటెంట్ ఆధారిత చిత్రాల్లో ప్రదర్శించిన సహజ నటనతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా 2022లో వచ్చిన 'మసూద' అతని కెరీర్‌కు బలమైన టర్నింగ్‌పాయింట్‌గా మారగా... ఇటీవల విడుదలైన 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' సినిమా విజయం అతని మార్కెట్‌ను మరింత పెంచింది. యువతకు దగ్గరగానూ, ఆడియెన్స్‌కు రిలేటబుల్‌గా ఉండే పాత్రలు పోషిస్తూ, స్థిరంగా ముందుకు సాగుతున్న నటుడిగా తిరువీర్‌ని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విజయాల నడుమ తిరువీర్ వ్యక్తిగత జీవితంలో ఇప్పుడు కొత్త ఆనందం చేరింది. ఆయన భార్య కల్పనా రావు పండంటి మగబిడ్డకు జన్మనివ్వడంతో తిరువీర్ తండ్రిగా ప్రమోషన్ పొందాడు. ఈ సంతోషాన్ని ఆయన స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. తన పసికందు చేతిని పట్టుకుని ఉన్న ఒక హృదయానికి హత్తుకునే ఫోటోను పోస్ట్ చేస్తూ, "నాయినొచ్చిండూ" అనే క్యాప్షన్ రాయడంతో ఆ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయ్యింది. ఆ క్షణం తన జీవితంలో ఎంత పెద్ద ఆశీర్వాదమో తెలియజేస్తూ "నా తండ్రి మళ్లీ నా కొడుకుగా వచ్చాడు" అని చెప్పిన ఎమోషనల్ కామెంట్ నెటిజన్లను కదిలిస్తోంది. ఈ పోస్ట్ బయటకు వచ్చిన వెంటనే అభిమానులు, ఇండస్ట్రీ మిత్రులు, సెలబ్రిటీలు అందరూ తిరువీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్ల వరద పారించారు. నెటిజన్లు కూడా ఆ బిడ్డకు ఆప్యాయంగా ఆశీస్సులు అందిస్తున్నారు.

## బిగ్ బాస్ బ్యూటీ పాన్ ఇండియా ప్లాన్స్..



బిగ్ బాస్ ద్వారా గుర్తింపు పొందిన దివి వాద్య.. ఇప్పుడు 'కర్మస్థలం' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటాలని ఆశపడుతోంది. తాజాగా ఆమె ఫస్ట్ లుక్ ని చిత్ర బృందం రిలీజ్ చేసింది. ఇందులో ఆమె ఒక పవర్ ఫుల్ యోధురాలి లుక్ లో సర్ప్రైజ్ చేసింది. నిన్ననే బికినీలో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టిన దివి.. ఇప్పుడు దానికి కంప్లీట్ డిఫరెంట్ లుక్ లో కనిపించడంతో అభిమానులు షాక్ అవుతున్నారు. ఈ రెండు ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'బిగ్ బాస్' రియాలిటీ షో ద్వారా ఫేమస్ అయిన అందాల నిధి దివి వాద్య.. కెరీర్ ప్రారంభంలో 'మహర్షి', 'లెట్స్ గో', 'సీన్ నెంబర్ 72' వంటి పలు సినిమాలలో పెద్దగా ప్రాధాన్యం లేని పాత్రల్లో నటించింది. అయితే బిగ్ బాస్ షో ఆమె జాతకాన్ని పూర్తిగా మార్చేసింది. ఏకంగా మెగాస్టార్ చిరంజీవి దృష్టిలో పడింది. ఆయన సినిమాలో చిన్న క్యారక్టర్ లో నటించే ఛాన్స్ అందుకుంది. ఆ తర్వాత అడపాదడపా సినిమాలు, వెబ్ సిరీసులు, మ్యూజిక్ వీడియోలతో ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు ఏకంగా పాన్ ఇండియాని టార్గెట్ చేయడానికి రెడీ అవుతోంది.బిగ్ బాస్ దివి ప్రధాన పాత్రలో 'కర్మస్థలం' అనే సినిమా తెరకెక్కుతోంది. రాకీ షెర్మాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సామ్రాద్ని ఫిల్మ్స్ , రాయ్ ఫిల్మ్స్ బ్యానర్ల మీద హర్ష వర్ధన్ షిండే నిర్మిస్తున్నారు. ఇందులో అర్చనా శాస్త్రి, చుంకీ పాండే, అరవింద్ కృష్ణ, ప్రిన్స్ సెసిల్, కిల్లి క్రాంతి, మిథాలి చౌహాన్, కాలకేయ ప్రభాకర్, వెంకటేష్ ముమ్మిడి, బలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, వినోద్ అల్వా తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలోనే సినిమాని అఫీషియల్ గ అనౌన్స్ చేసి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఆ తర్వాత అర్చన బర్త్ డేకి ఆమె లుక్ విడుదల చేశారు. తాజాగా దివి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. 'కర్మస్థలం' కొత్త పోస్టర్ లో కదనరంగంలో దూసుకుపోతోన్న ఓ యోధురాలిగా దివిని పవర్ఫుల్ పాత్రలో పరిచయం చేశారు. చుట్టూ అగ్ని జ్వాలలు, బ్యాక్ గ్రౌండ్‌లో యుద్ధం చేస్తున్న సైనికులతో ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. కొన్ని గంటల ముందు బీచ్ లో బికినీలో రచ్చ చేసిన దివి వాద్య.. ఇప్పుడు దానికి పూర్తి భిన్నమైన లుక్ లో కనిపించడంతో నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఈ సినిమాతో ఆమె కెరీర్ పుంజుకునే అవకాశం ఉందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇక్కడ ఇంకో విషయం ఏంటంటే.. 'కర్మస్థలం' చిత్రాన్ని పాన్ ఇండియా వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమాకి విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, ఆర్ట్ వర్క్ ప్రధాన బలాలుగా నిలుస్తాయని చెబుతున్నారు. ఇప్పుడిప్పుడే టాలీవుడ్ లో నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్న దివి.. ఒకేసారి పాన్ ఇండియా మూవీలో నటిస్తుండటంతో అందరూ అవాక్కవుతున్నారు. దివి 'బిగ్ బాస్' నుంచి బయటకి వచ్చిన తర్వాత 'గాడ్ ఫాదర్', 'క్యాబ్ స్టోరీస్' 'మా నీళ్ల ట్యాంక్' 'నయీం డైరీస్ 'లంబసింగి' వంటి పలు సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటించింది. కొన్ని మ్యూజిక్ వీడియోలు కూడా చేసింది. మరోవైపు సోషల్ మీడియాలో తన ఫొటోలతో నెట్టింట్లో వైరల్ అవుతూ వచ్చింది. అయితే అందం, అభినయం ఉన్నప్పటికీ ఆమెకు సరైన సినిమా పడలేదని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అందుకే 'కర్మస్థలం' చిత్రంతో సత్తా చాటాలని కోరుకుంటున్నారు.'కర్మస్థలం' మూవీకి సాయి కార్తీక్ సంగీతం సమకూరుస్తున్నారు. శిరీష్ ప్రసాద్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన ఇతర వివరాలను, విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

## రోషన్ కనకాలకి అల్లు అర్జున్ బెస్ట్ విషెస్..



రోషన్ కనకాల హీరోగా నటించిన 'మోగ్లీ 2025' సినిమా డిసెంబర్ 13న విడుదల కానుంది. ఇవాళ రాత్రి ప్రీమియర్లు పడబోతున్నాయి. అంతకంటే ముందుగా సెలబ్రిటీల కోసం ప్రీమియర్ షోలు వేశారు. నాని, శ్రీ విష్ణు, చందు మొండేటి, అనుదీప్ కేవీ, సాయి రాజేష్ వంటి టాలీవుడ్ ప్రముఖులు మూవీ చూసి తెగ పొగిడేశారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో కొత్త లవ్ స్టోరీ, నటీనటుల నటన, కాల భైరవ బీజీఎం అద్భుతంగా ఉన్నాయని అందరూ ప్రశంసించారు. అల్లు అర్జున్ కూడా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. రోషన్ కనకాల హీరోగా నటించిన రెండవ చిత్రం ' మోగ్లీ 2025 '. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సాక్షి మడోల్కర్ హీరోయిన్ గా నటించింది. బండి సరోజ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా.. డిసెంబర్ 13న రిలీజ్ కానుంది. ఈరోజు (డిసెంబర్ 12) రాత్రి పెయిడ్ ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి. అంతకంటే ముందుగా సెలబ్రిటీల కోసం స్పెషల్ ప్రీమియర్ షో వేశారు.'మోగ్లీ' మూవీ స్పెషల్ ప్రీమియర్ షోకి పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు హాజరయ్యారు. సినిమా చూసి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. హీరోలు నాని, శ్రీ విష్ణు మూవీ చూసి సోషల్ మీడియాలో రివ్యూ ఇచ్చారు. "మోగ్లీ టీమ్ అద్భుతమైన విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. ఆల్రెడీ నేను సినిమా చూశాను. చాలా బాగుంది. నటీనటులు అందరూ చాలా బాగా నటించారు. రేపు సినిమా విడుదల కానున్న నేపథ్యంలో డైరెక్టర్ సందీప్ రాజ్, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి శుభాకాంక్షలు" అని నాని ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. మోగ్లీ సినిమా చాలా బాగుందని, ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో కొత్త లవ్ స్టోరీ చూపించారని, యాక్టర్స్ చాలా బాగా నటించారని శ్రీవిష్ణు చెప్పారు. "మోగ్లీ ఒక బ్యూటిఫుల్ న్యూ ఏజ్ లవ్ స్టోరీ. యంగ్ టీం నిజంగా ఒక గొప్ప సినిమా తీశారు. రోషన్ కనకాల చాలా మెచ్యూర్ గా నటించాడు. అతను చాలా దూరం వెళ్తాడు. బండి సరోజ్ కుమార్, సాక్షి మడోల్కర్, హర్ష చెముడు.. అందరూ తమ పాత్రల్లో అద్భుతంగా నటించారు. సందీప్ రాజ్ కథనాన్ని చాలా నీట్ గా ప్రజెంట్ చేశాడు. కాలభైరవ తన బీజీఎంతో దానిని పరిపూర్ణం చేశాడు. నిర్మాత విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా టీమ్ మొత్తానికి అభినందనలు" అని ట్వీట్ చేశారు. దర్శకులు చందు మొండేటి, అనుదీప్ కేవీ, సాయి రాజేష్, నిర్మాతలు రాఖచీ, ధీరజ్ మొగిలినేని 'మోగ్లీ' సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారు. "చాలా రోజుల తర్వాత ఒక మంచి లవ్ స్టోరీ చూశామనే ఫీలింగ్ వచ్చింది. లవ్ సీన్స్, యాక్షన్ సన్నివేశాల్లో రోషన్ అద్భుతంగా నటించాడు. ఫారెస్ట్ లో సీన్స్ సందీప్ రాజ్ చాలా బాగా తీసాడు. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను" అని అనుదీప్ అన్నారు. నటీనటులు చాలా బాగా నటించారని, క్లయిమాక్స్ పోర్షన్ చాలా ఎమోషనల్ గా ఉందని చందు మొండేటి అభిప్రాయపడ్డారు. 'మోగ్లీ' సినిమా అదిరిపోయిందని, క్లయిమాక్స్ పీక్స్ అని ధీరజ్ మొగిలినేని అన్నారు. కాల భైరవ రీరికార్డింగ్ ఇరగదీశాడని, సినిమాని నిలబెట్టాడని చెప్పారు. హీరో రోషన్, బండి సరోజ్ పర్ఫార్మన్స్ ఇంకా మైండ్ లోనే తిరుగుతోందని, బొమ్మ బ్లాక్ బస్టర్ అని పేర్కొన్నారు. 'కలర్ ఫోటో' తర్వాత చాలా గ్యాప్ తీసుకొని సందీప్ చేసిన ఈ చిత్రం తనకు నచ్చిందని సాయి రాజేష్ తెలిపారు. లవ్ స్టోరీలో యాక్షన్ కలబోసిన సినిమా అని.. అప్పట్లో 'జయం' చూశామని, ఇప్పుడు 'మోగ్లీ' చూశానని అన్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ అందజేశారు. గురువారం రాత్రి 'ధురంధర్' సినిమా చూడటానికి ఏఎంబీ సినిమాస్ కి వచ్చిన బన్నీ.. అక్కడే 'మోగ్లీ' ప్రీమియర్ కోసం వేచి ఉన్న రోషన్ కనకాలతో మాట్లాడారు. మూవీ సక్సెస్ అవ్వాలని కోరుకుంటూ, తన సపోర్ట్ తెలియజేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## నాగవంశీని కెలుకుతోన్న బాలీవుడ్



బాలీవుడ్ చిత్రం 'దురంధర్' భారీ విజయంపై ఆనందం వ్యక్తమవుతున్న వేళ నిర్మాత నాగ వంశీ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఒక ఎక్స్ యూజర్ ఆయన పాత వ్యాఖ్యలను గుర్తుచేస్తూ పోస్ట్ చేయగా, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ "ఎక్కడో నిద్రపట్టక బాధపడుతున్నాడు" అని రిప్లై ఇచ్చారు. ఈ స్పందన క్షణాల్లో వైరల్ కాగా, ఆనంద్ వెంటనే డిలీట్ చేసినా స్క్రీన్‌షాట్‌లు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. పుష్ప 2 రోజువారీ కలెక్షన్లపై నాగ వంశీ చేసిన వ్యాఖ్యపైనే ఈ ఎగతాళి చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలుగు సినిమా నిర్మాతలలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగ వంశీ తరుచూ వార్తల్లో నిలుస్తుంటారు. సినిమాలతోనే కాకుండా తనదైన కామెంట్స్‌తో ఆయన నిత్యం చర్చల్లో నిలుస్తుంటారు. పలు ఇంటర్వ్యూల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు చాలాసార్లు వివాదాలకు కారణమయ్యాయి. గతంలో ఒక రౌండ్‌టేబుల్ చర్చలో 'పుష్ప 2' గురించి మాట్లాడుతూ "ఒక రోజులో రూ.80 కోట్లకుపైగా కలెక్షన్ కొట్టడంతో ఆరోజు ముంబై మొత్తం నిద్రపోయిందని నేను అనుకోను" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య అప్పట్లో బాలీవుడ్ వర్గాల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. నాగవంశీ తెలుగు సినిమా మార్కెట్‌ను హిందీ సినిమాలతో పోల్చుతూ చేసిన ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. నెటిజన్లు టాలీవుడ్ ప్రేక్షకులు ఆయన వ్యాఖ్యల్ని సమర్థించగా.. బాలీవుడ్ ఆడియన్స్ మాత్రం విరుచుకుపడ్డారు. అయితే కొద్దిరోజులకు అందరరూ సైలెంట్ కావడంతో ఆ వివాదం ముగిసినట్లే కనిపించింది. ఇటీవల విడుదలైన బాలీవుడ్ మాస్ యాక్షన్ చిత్రం 'దురంధర్' బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధిస్తూ హిందీ చిత్ర పరిశ్రమలో ఉత్సాహం నింపుతోంది. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించారు. డిసెంబర్ 5న విడుదలైన ఈ సినిమా వరుసగా హౌస్‌ఫుల్ షోలు నమోదుచేసుకుంటూ బాలీవుడ్‌కు కొత్త ఊతాన్ని ఇస్తోంది. అయితే ఈ సక్సెస్ వేడుకల మధ్య, అనూహ్యంగా టాలీవుడ్ నిర్మాత నాగ వంశీ మళ్లీ విమర్శల కేంద్రంగా మారడం ఆసక్తికరంగా మారింది. ఒక ఎక్స్ యూజరో 'దురంధర్' విజయాన్ని ప్రస్తావిస్తూ నాగ వంశీ పాత వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఆయన ఫోటోతో "ఈ వ్యక్తి ఇప్పుడు ఎక్కడ?" అని ప్రశ్నించాడు. ఆ పోస్ట్‌పై బాలీవుడ్ స్టార్ దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తక్షణమే స్పందిస్తూ, "ఎక్కడో నిద్ర పట్టక బాధపడుతున్నాడు" అని రిప్లై ఇచ్చారు. ఈ రిప్లై క్షణాల్లో వైరల్ అయి బాలీవుడ్‌ఉటాలీవుడ్ మధ్య పాత గొడవను మళ్లీ వేడెక్కించింది. కొద్ది నిమిషాల్లోనే ఆనంద్ ఆ వ్యాఖ్యను డిలీట్ చేసినా అప్పటికే స్క్రీన్‌షాట్‌లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో సిద్ధార్థ్ ఆనంద్ ఎందుకు ఇలా స్పందించారు? అనే ప్రశ్న మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఈ రిప్లై ద్వారా నాగ వంశీ గత వ్యాఖ్యలపై బాలీవుడ్ వర్గాల్లో ఉన్న అసంతృప్తి ఇప్పటికీ తగ్గలేదనే విషయం బయటపడిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'పుష్ప 2' కలెక్షన్స్‌ను ముంబై మార్కెట్‌తో పోల్చిన వంశీ వ్యాఖ్య అప్పట్లో ఎంత పెద్ద వివాదం రేపగా 'దురంధర్' సక్సెస్‌ను ఆనంద్ అదే సందర్భంలో తిరిగి ఉపయోగించుకున్నట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం నాగ వంశీ 'అనగనగా ఒక రాజు' చిత్ర ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com